పంటలపై ఏనుగుల దాడి

ప్రజాశక్తి - రొంపిచర్ల: పులిచెర్ల మండలంలో వ్యవసాయ పంట పొలాలపై నిత్యం ఏనుగులు దాడి చేసి పంట నష్టం కలిగిస్తూనే ఉన్నాయి. శనివారం తెల్లవారుజామున దేవలంపేట పరిసర ప్రాంతాలలో ఏనుగులు దాడి చేయడం వల్ల కొబ్బరి, వరి, టమాటా, మామిడి పంటలను తిని తొక్కి నాశనం చేశాయి. కోతకు వచ్చిన వరి పంటను తిని తొక్కి ధ్వంసం చేశాయి. రైతులు మల్లికార్జున, శివరాం, శంకర, సుధాకర్, గురుస్వామిలకు చెందిన పంట పొలాలు ధ్వంసం కావడంతో వారు తీవ్రంగా నష్టపోయారు. ఏనుగుల దాడుల్లో పంట, ప్రాణ నష్టం కలుగుతున్నా అటవీశాఖ అధికారులు శాశ్వత పరిష్కారం చూపలేకపోతున్నారు.

ముంచుకొస్తున్న 'దిత్వా'

తుపాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తం
జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

ఈనెల 30, డిసెంబర్ 1వ తేదీలలో జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్షాలు, గాలులు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో జిల్లా ప్రజలు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని శనివారం ఓ ప్రకటనలో కలెక్టర్ సుమిత్ కుమార్ కోరారు. దిత్వా తుపాన్ కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. తాత్కాలిక పునరావాస శిబిరాలు ఏర్పాటు చేసి తాగునీరు, ఆహారం, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రామాల్లో పోలీసులు, రెవెన్యూ, కలిసి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. జలపాతాలు, వాగులు, కాలువలు, ప్రమాదకర పర్యాటక ప్రదేశాలను తాత్కాలికంగా మూసివేయాలన్నారు. అలాగే విద్యుత్‌శాఖ అవసరమైన స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, వైర్లు, జనరేటర్లను ముందుగానే సిద్ధంగా ఉంచాలని, విద్యుత్ అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ప్రత్యేక బృందాలు పనిచేయాలని సూచించారు. వ్యవసాయ, పశు సంవర్ధక, పంచాయతీ రాజ్, మున్సిపల్, శాఖలతో పాటు అన్ని లైన్ డిపార్ట్మెంట్లు 24/7 అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తుపాన్ సమయంలో వైద్యశాఖ అత్యవసర వైద్య సిబ్బంది అంబులెన్సు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంచాలని, పశువుల కోసం కూడా తగిన వైద్య సాయం అందుబాటులో ఉండాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో వరద పరిస్థితులు తలెత్తే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు జిల్లా కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ కోరారు.

క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి
కంట్రోల్ రూమ్ ఏర్పాటు : కమిషనర్

దిత్వా తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నగరపాలక అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ చెప్పారు. శనివారం నగరపాలక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తుపాన్ ప్రభావంతో మరో రెండు, మూడు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో నగరపాలక పరిధిలో ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, నీవా నదిలో నీటి మట్టాన్ని అంచనా వేస్తూ నది పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం అందుబాటులో ఉండాలని, అత్యవసర సమయంలో వేగంగా స్పందించి ప్రజలకు అందుబాటులోకి రావాలన్నారు. నగరంలో ఎక్కడా వర్షపు నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ఫిర్యాదుల కోసం నగర పాలక కార్యాలయంలో కంట్రోల్ రూమ్ 9849907885 ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

కార్మికుల సమస్యలపై
సమరశీల పోరాటాలకు సిద్ధంకండి

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్‌వి.నరసింహారావు పిలుపు

ప్రజాశక్తి- పలమనేరు

సిఐటియు 9వ జిల్లా మహాసభలు పలమనేరులో శనివారం రెండోరోజు ముగిశాయి. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్‌వి.నరసింహారావు మాట్లాడుతూ జిల్లాలో కార్మికుల సమస్యలపై ఇప్పటికే అనేక పోరాటాలు చేసిన కార్మిక సంఘంగా సిఐటియు గుర్తింపు పొందిందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్మికుల సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై జిల్లాలోని కార్మికులు ఐక్యపోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడీ, ఆశ, వీవోఏ, మున్సిపల్ కార్మికుల సమస్యలపై కలెక్టరేట్ కేంద్రంగా అనేక పోరాటాలు నిర్వహించామన్నారు. గతంలో కార్మికుల సమస్యలపై భారీ పోరాటాలు చేయడం జరిగిందని అలాగే భవిష్యత్తులో కూడా పరిష్కారం కానీ కార్మికుల సమస్యల కోసం ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులుగా కె.విజయ, ప్రధాన కార్యదర్శిగా గిరిధర్ గుప్తా, కోశాధికారి జ్యోతిరావు, ఉపాధ్యక్షులు వాడ గంగరాజు, మమత, షకీల, గంగ, కార్యదర్శులుగా శ్రీధర్ బాబు, శివ, గోవిందప్ప, సుబ్బలక్ష్మి, 15 మంది జిల్లా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షకార్యదర్శులు విజయ, గిరిధర్ గుప్తాలు మాట్లాడుతూ జిల్లాలో కార్మికుల సమస్యలపై నిరంతరం కార్మికుల అండగా ఉంటూ పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో సిఐటియును బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.



కె. విజయ అధ్యక్షులు | జె. గిరిధర్ గుప్తా ప్రధాన కార్యదర్శి | జ్యోతిరావు కోశాధికారి

మహాసభలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్ గుప్తా

ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల పరిశీలన

ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలిస్తున్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నీరజ

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం నియోజకవర్గంలో రైతులు సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను ఏపీ ప్రకృతి వ్యవసాయ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నీరజ పరిశీలించారు. రైతులు సాగు చేస్తున్న పంటల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి సాగు ఉత్పత్తుల వినియోగం పెరగాలని, అది సాగుతోనే సాధ్యమవుతుందని, రైతులకు ప్రకృతి వ్యవసాయంపై రైతు సాధికార సంస్థల ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రకృతి సాగు పరిస్థితుల గురించి రైతులు అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయంతో సాగుచేసిన ఉత్పత్తుల వినియోగంతో ఆరోగ్యం మెరుగుపడుతుందని ఏ గ్రేట్ ఏటీఎంతో పాటు ఆర్‌వైఎస్ఎస్ రూపొందించిన పలు మూడలతో ఆరోగ్యంతో పాటు అధిక దిగుబడి ఆదాయం సాధ్యమవుతుందన్నారు. అదేవిధంగా కుప్పంలోని బయో ఇన్పుట్ రీసెర్చ్ సెంటర్‌ను ఆమె సందర్శించారు. సీఎం చంద్రబాబు ఆదేశానుసారం ప్రకృతి వ్యవసాయంలో మరింతగా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో డిపిఎం అమృతవల్లి, కుప్పం నోడల్ ఆఫీసర్ బాజీ బాబు, ఆర్‌వైఎస్ఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

శాంతిపురం: మండలలోని 121 పెద్దూరు రైతు సోమరాంరెడ్డి పొలంలో శనివారం ప్రకృతి వ్యవసాయ పంటలను ఏపీ ప్రకృతి వ్యవసాయ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నీరజ సందర్శించి ప్రకృతి సాగు పరిస్థితుల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రకృతిసాగుపై రైతులు అవగాహన కలిగివుండాలని, ప్రకృతి సాగు శిక్షణ ఇవ్వడానికి ఆర్‌వైఎస్ఎస్ సిబ్బంది సిద్ధంగా వున్నారని తెలిపారు.

ననియాలలకు చేరుకున్న కుంకీలు

ననియాలకు జయంత్, వినాయక్‌లను తరలిస్తున్న అటవీ శాఖ అధికారులు

ప్రజాశక్తి- రామకుప్పం: మండలంలోని ననియాల ఏనుగుల షెడ్డుకు 'కుంకీ' ఏనుగులను శనివారం అటవీ అధికారులు తరలించారు. కుప్పం మండలం నడుమూరు గ్రామం నుంచి శిక్షణ పొందిన గజరాజులు జయంత్, వినాయక్‌లను టెంపోలలో మావిటీల సహాయంతో తరలించారు. మూడు నెలల క్రితం పలమనేరు ప్రాంతంలోని ముసలమడుగు వద్ద కర్ణాటక నుండి తీసుకు వచ్చిన నాలుగు ఏనుగులకు ఈ కుంకీ ఏనుగులు ద్వారా వాటికి ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు అక్కడికీ వీటిని తరలించారు. అయితే వారం క్రితం కుప్పం అటవీ సరిహద్దు ప్రాంతంలో ఒంటరి, జంట ఏనుగులతో పాటు మరో ఏనుగుల గుంపు పంటలపై పడి విధ్వంసం చేశాయి. ఓ రైతు మృతి చెందగా, తమిళనాడు సరిహద్దులో మరో మహిళా ఏనుగుల దాడిలో మరణించిన సంఘతి విధితమే. దీంతో ఉన్నతాధికారుల ఆదేశానుసారం పలమనేరు నుండి ఈ రెండు శిక్షణా ఏనుగులను కుప్పం సమీపంలోని నడుమురు వద్ద క్యాంపుకు తరలించారు. అడవి ఏనుగులు గ్రామాలవైపు వస్తే ఈ కుంకీ ఏనుగుల ద్వారా వాటిని అడవుల్లోకి మళ్లించాలన్నది ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతం అక్కడ వీటి సహాయం అవసరం లేకపోవడంతో గతంలో ఉన్న ననియాల ఏనుగుల షెడ్డుకు అటవీ అధికారులు తరలించారు. రామకుప్పం మండలంలో మదపుటేనుగులు సంచరిస్తే కుంకీ ఏనుగులు జయంత్, వినాయక్‌ల సహాయం తీసుకుంటామని అటవీ అధికారులు తెలిపారు.

ముగిసిన రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

మోర్ధానపల్లి వద్ద ఉన్న పీఈఎస్ పబ్లిక్ పాఠశాలలో రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలు శనివారం ఘనంగా ముగిశాయి. ఈనెల 28, 29వ తేదీలలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి 41 పాఠశాలల విద్యార్థుల జట్లు పాల్గొనగా అందులో 29వ తేదీ చివరి రోజున బాలుర విభాగంలో ఫైనల్లో చిత్తూరు (పీఈఎస్ పబ్లిక్ పాఠశాల), గుడివాడ (మాంటిస్సోరి పాఠశాల)జట్లు తపడ్డాయి. గుడివాడ (మాంటిస్సోరి పాఠశాల) జట్టు విద్యార్థులు, చిత్తూరు (పిఈఎస్ పబ్లిక్ పాఠశాల) జట్టు విద్యార్థులు జాయింట్ విన్నర్స్‌గా నిలిచారు. అలాగే విజయవాడ (సిద్ధార్థ పబ్లిక్ స్కూల్) జట్టు విద్యార్థులు మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. బాలికల విభాగంలో ఫైనల్లో చిత్తూరు (బంగారుపాలెం), చిత్తూరు (పీఈఎస్ పబ్లిక్ పాఠశాల) జట్టు విద్యార్థులు తలపడగా బంగారుపాలెం జట్టు విద్యార్థులు విన్నర్స్‌గా నిలవగా, పీఈఎస్ పబ్లిక్ పాఠశాల జట్టు విద్యార్థులు రన్నర్స్ గా నిలిచారు. మదనపల్లి(వశిష్ట పాఠశాల) జట్టు విద్యార్థులు మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర బాస్కెట్ బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చెంగలరాయ నాయుడు గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. బాస్కెట్ బాల్ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించాలని, ఆటలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ ఎస్‌పీ.జయ ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థి ఏ చదువు చదివినా ఉదయం, సాయంత్రం క్రీడల మీద శ్రద్ధ పెట్టాలని, ఆటల వల్ల చదువులో ఏకాగ్రతను చూపించగలరని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎం.కుమారస్వామి నాయుడు, పిఈఎస్ పబ్లిక్ పాఠశాల ప్రిన్సిపాల్ వైవి కృష్ణబాబు, పిఇటిలు అరవింద్, నాగరాజు, రెఫరీలు, వివిధ పాఠశాలల పిఈటిలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వరసిద్ధుని సేవలో ఎస్పీడీసీఎల్ సిఎండి

ప్రజాశక్తి- ఐరాల: శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని శనివారం ఏపీ ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ దర్శించుకున్నారు. ఆయన్ను దేవస్థానం అతిథి గృహంలో ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్, ఈవో పెంచల కిషోర్, దేవస్థానం ఛైర్మన్ మణి నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా సిఎండి ఆలయానికి ఎస్పీడీసీఎల్ ద్వారా ఎలాంటి సేవలైన చేయడానికి ముందుంటామని తెలిపారు. కాణిపాకం గ్రామంలో అండర్ గ్రౌండ్ కేబుల్ విధానానికి అంచనాలు పంపమని సదరు అధికారులకు సూచించారు. పాలకమండలి సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, నాగరాజు నాయుడు, ఎస్పీడీసీఎల్ అధికారులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: భూ సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చిత్తూరు రూరల్ తహశీల్దార్ కళ్యాణి తెలిపారు. శనివారం రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. భూమి విలువ నానాటికి పెరుగుతుండడంతో భూ తగాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయని, భూసమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికల్లోనూ భూ సమస్యలపైనే అనేక ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. తాను చిత్తూరు రూరల్ మండలం తహశీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించినట్లు చెప్పారు. ప్రధానంగా భూములకు సంబంధించిన సమస్యలను సామరస్యంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని, అలాగే భూ ఆక్రమణ అరికట్టి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని తెలిపారు. భూమికి సంబంధించిన సమస్యలున్నవారు నేరుగా రెవెన్యూ కార్యాలయాన్ని సంప్రదించి పరిష్కరించుకోవాలని కోరారు.

విద్యార్థులకు అందని చిక్కీలు

ప్రజాశక్తి - రొంపిచర్ల: రొంపిచర్ల మోడల్ స్కూల్ విద్యార్థులకు సరఫరా చేస్తున్న చిక్కీలు కంపు కొడుతున్నాయని విద్యార్థులు అధికారులకు ఫిర్యాదు చేశారు. రొంపిచర్ల మోడల్ స్కూల్లో 470మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరికి వారంలో మూడు రోజులు రాగి జావా, మరో మూడు రోజులు చిక్కీలను సరఫరా చేస్తున్నారు. వీటిని సర్వ శిక్ష అభియాన్ పథకంలో ప్రభుత్వం సరఫరా చేస్తుంది. అయితే చిక్కిల సరఫరాను సర్వ శిక్ష అభియాన్ ఒక ఏజెన్సీకి అప్పగించింది. గత నెలలో రొంపిచర్ల మోడల్ స్కూల్‌కు 11040 చిక్కిలను సరఫరా చేశారు. వీటిలో 4వేల చిక్కిలను విద్యార్థులకు ఇచ్చారు. మిగిలిన ఏడు వేల చిక్కిలను ఇవ్వకుండా అలాగే ఉంచేశారు. ఈ చిక్కిలు 2025 అక్టోబర్ మూడవ తేదీన తయారు చేసినట్లు ఉంది ఇవి రెండు నెలల పాటు వాడుకోవచ్చునని అందులో పేర్కొన్నారు. అయితే తయారుచేసి నెలకూడా కాకుండానే చిక్కిలు కంపు కొడుతున్నాయి. మూడు రోజుల క్రితం విద్యార్థులకు ఇవ్వడంతో అవి చెడిపోయి కంపు కొడుతున్నాయని విద్యార్థులు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రెడ్డి ప్రదీప్ దృష్టికి తీసుకుని వెళ్లారు. దీంతో ఆయన ఎంఈఓ శ్రీనివాసులకు ఫిర్యాదు చేయడంతో జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కాగా గత నాలుగు రోజులుగా విద్యార్థులకు చిక్కిల పంపిణీ ఆగిపోయింది.

ప్రపంచ రికార్డు సాధించిన చిత్తూరు విద్యార్థి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పట్టణంలోని ప్రముఖ వైద్యులుగా ఉంటున్న నిరంజన్ రెడ్డి, రోజాప్రియల కుమారుడు చింతల నవ్యంత్‌రెడ్డి సైన్స్ విభాగంలో గతంలో ఉన్న అన్ని రికార్డులను అధిగమించి సైన్స్ డెఫినేషన్స్, ఫార్ములాల విభాగంలో ప్రపంచ రికార్డు సృష్టించారు. ఈనెల 15వ తేదీన రాయవేలూరులోని ఫిట్జీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన పోటీలో విజయం దక్కించుకున్నాడు. నవ్యంత్ రెడ్డి ఒక గంట సమయంలో గతంలో ఉన్న ప్రపంచ రికార్డు 900ను అధిగమించి 923 పాయింట్లు సాధించి సరికొత్త రికార్డును నెలకొల్పాడు. నవంబర్ 29న రాయవేలూరులోని ఫిట్జీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో అవార్డుల ఉత్సవం జరిగింది. వరల్డ్ రికార్డ్, ఎలైట్, ఆసియన్, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియన్, తమిళయన్ రికార్డ్స్‌కి సంబంధించిన ప్రతినిధులు, డాక్టర్ రామ లక్ష్మమ్మ, పలువురు ప్రముఖులు పాల్గొని అవార్డు ప్రధానం చేశారు.

- ప్రపంచ రికార్డు సాధించిన చిత్తూరు విద్యార్థి నవ్యంత్ రెడ్డి

రేపు కలెక్టరేట్ ముట్టడి

మామిడి రైతు సంఘం పిలుపు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

1వ తేదీ సోమవారం కలెక్టరేట్‌ను ముట్టడించనున్నల్లు మామిడి రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బంగారు మురళి తెలిపారు. శనివారం యాదమరి మండల మామిడి రైతుల సమావేశం పిఎల్.సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగింది. సందర్భంగా బంగారు మురళి మాట్లాడుతూ మామిడి రైతులందరూ సంఘంగా ఏర్పడి పోరాడినప్పుడే మామిడికి గిట్టుబాటు ధర సాధించుకోగలమని అన్నారు. గ్రామాల్లోని రైతులు సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని, కష్టపడి పండించే పంటలకు గిట్టుబాటు ధర పొందాలని అనానరు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.సురేంద్రన్ మాట్లాడుతూ ఇప్పటి వరకు మామిడి రైతులు నష్టపోయింది చాలని, ఇకపై సంఘటితంగా పోరాడి రైతుల సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. యాజమాన్యాల నుంచి రావల్సిన బకాయిలు పొందేవరకు పోరాటాన్ని సాగించాలని పిలుపునిచ్చారు. నాయకులు మోహన్ రెడ్డి, సందీప్, నాగరాజులు, దేవరాజులు, గజేంద్ర, శంకరయ్య, శీను మందడి పాల్గొన్నారు.

ఇన్ఫర్మేషన్ యాక్ట్ పై అవగాహన

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌వో

దేశ పౌరులకు సాధికారత కల్పించడమే ఇన్ఫర్మేషన్ యాక్ట్- 2005 ఉద్దేశమని డిఆర్‌ఓ కే.మోహన్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని ప్రత్యేక సమావేశం మందిరంలో ఇన్ఫర్మేషన్ యాక్ట్ -2005పై జిల్లా అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిఆర్‌ఓ మోహన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ దేశ ప్రజలకు వివిధ ప్రభుత్వ సంస్థల యంత్రాంగాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునే హక్కు, సమాచార హక్కు చట్టం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ చట్టంలో 6 భాగాలు 31 సెక్షన్లు ఉన్నాయన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సహాయ ప్రజాసమాచార అధికారి (ఏపీఐఓ) ప్రజా సమాచార అధికారి (పిఐఓ), అపిలేట్ అధికారి పేర్లను ప్రతి కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయాలని, అలాగే సమాచార హక్కు చట్టంకు సంబంధించి రిజిస్టర్‌లను నిర్వహించాలని తెలిపారు. అనంతరం రిటైర్డ్ తహశీల్దార్ రఘుపతి మాట్లాడుతూ సమాచారహక్కు చట్టం 2005 కింద ఎవరైనా ఏదైన అడగవచ్చునని, దానికి సంబంధించి ఐదు రోజులలో వివరణ ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, పభుత్వ నియంత్రణలో ఉన్న కార్యాలయాలు సెక్షన్ టు పరిధిలోకి వస్తాయని తెలిపారు. జిల్లా అధికారులు, ఎమ్మార్వోలు, అధికారులు, పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ (రెస్కో) పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం వినియోగదారులు 1912 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని రెస్కో చైర్మన్ ప్రతాప్ తెలిపారు. రెస్కో పరిధిలో గతంలో ఎన్నడు టోల్ ఫ్రీ నెంబర్ లేదని అయితే వినియోగదారుల సౌకర్యార్థం టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెస్కోలో మీటర్ రీడింగ్ అక్రమాలను అరికట్టేందుకు డిజిటల్ రీడింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అయితే సాఫ్టేర్ కొత్తగా ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే వినియోగదారుడు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి కుప్పం రెస్కో ప్రధాన కార్యాలయంలో తాను అందుబాటులో ఉంటానని ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. రెస్కో పరిధిలో విద్యుత్ సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రెస్కో అభివృద్ధికి వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సమస్యలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే 1912 టోల్ ఫ్రీ కు తెలియజేయాలని లేదా తమ దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. కమిటీ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో తులసినాథ్, అనసూయ, శివ,అమీర్, ఆర్ముగం, మురళి, హరోహరన్, బసవరాజు, బాల గంగాధర్, ముని వెంటప్ప, చంద్రారెడ్డి, మనోహర్ పాల్గొన్నారు.

జిల్లాకు తుపాన్ హెచ్చరికలు

అప్రమత్తమైన అధికార యంత్రాంగం

ప్రజాదృష్టి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: తుపాన్ హెచ్చరికలతో జిల్లా అధికార యంత్రాంగాన్ని జిల్లా కలెక్టర్ అప్రమత్తం చేశారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. అక్టోబర్, నవంబర్ మాసాల్లో వరుస తుపానుల కారణంగా భారీ వర్షాలు కురిశాయి. దీంతో జిల్లాలోని ప్రాజెక్టులు, రిజర్వాయర్లు నిండుకుండలా జలకళను సంతరించుకున్నాయి. జిల్లాలోని 4 వేలకు పైగా ఉన్న మైనర్, మేజర్ చెరువులు 75 శాతానికి పైగా నీటి సామర్థ్యం కలిగి ఉండడంతో దిత్వా తుపాను హెచ్చరికలతో జలసంరక్షణ శాఖ అధికారులకు ఇది ఓ సవాల్‌గా మారనుంది.

ఇదిలా ఉండగా వానలు, మంచు, వాతావరణ మార్పులతో ప్రజలు జ్వరాలభారిన పడుతున్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జ్వరపీడితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ప్రజాఆరోగ్యం దెబ్బ తినకుండా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజాఆరోగ్యానికి కాపాడాలి. డిసెంబర్ మొదటి వారంలో జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్షాలు, గాలులు తలెత్తే అవకాశాలు ఉన్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తాత్కాలిక పునరావాస శిబిరాలు ఏర్పాటు చేసి తాగునీరు, ఆహారం, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ప్రత్యేక బృందాలు పనిచేయాలని, వ్యవసాయ, పశుసంవర్ధక, పంచాయతీ రాజ్, మున్సిపల్, శాఖలతో పాటు అన్ని లైన్ డిపార్ట్మెంట్లు 24/7 అప్రమత్తంగా ఉండాలంటూ ఆదేశాలు జారీ చేశారు.

డిప్యూటీ ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ ఎంపీడీవో మురుగేషన్

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: డిప్యూటీ ఎంపీడీవో మురుగేషన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన తవణం పల్లి మండలం అరగొండ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

మాదక ద్రవ్యాలు నిషేధించాలి

ప్రజాశక్తి -పలమనేరు రూరల్ (గంగవరం): గంగవరం మండలం మదర్ తెరీసా విద్యాసంస్థల జూని యర్ కళాశా ల విద్యా ర్థుల ఆధ్వర్యంలో మాద క ద్రవ్యాలు నిషేధించాలని వాటిని వాడితే ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటారో అనే విషయంపై గంగవరం ఉన్నత పాఠశాల నుండి పలమనేరు అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించినట్లు అకాడమిక్ అధికారి రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సునీల్ బాబు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారని వారు తెలిపారు.

మొగిలీశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

ఆలయ హుండీ ఆదాయం లెక్కిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -బంగారు పాళ్యం: మొగిలి గ్రామంలో వెలసిన కామాక్షి సమేత మొగిలీశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 89 రోజుల పాటూ హుండీకి వచ్చిన ఆదాయాన్ని ఆలయ కార్యనిర్వహణ అధికారి ముని రాజులు ఆధ్వర్యంలో లెక్కించామని, మొత్తం 5,16,218 రూపాయలు వచ్చిందని దేవదాయ శాఖ సీనియర్ అసిస్టెంట్ శ్వేత పేర్కొన్నారు. మొత్తం 89 రోజుల్లో మొగిలీశ్వర స్వామికి హుండీ ద్వారా భక్తులు సమర్పించిన మొత్తం 4,57,939 రూపాయలు, అన్నదానం హుండీ ద్వారా రు. 58,279లు ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ నగదును బ్యాంకులో జమ చేసి ఆలయ అభివృద్ధికి ఉపయోగిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త యమ్‌బి విజయకుమార్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్, గ్రామస్తులు ధనుంజయ నాయుడు, ప్రసాద్ నాయుడు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రికెట్ కోచింగ్ క్యాంప్

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : స్కూల్ గేమ్ ఫెడరేషన్ నిర్వహించే 69వ అండర్ 14 క్రికెట్ పోటీలకు సంబంధిత బాలుర కోచింగ్ క్యాంపును మండలంలోని నాగరాజకుప్పంలో శనివారం ప్రారంభిం చారు. ఎస్‌ఏపీఈ గోపి విద్యార్థులకు క్రికెట్‌లో శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోచింగ్ క్యాంపులో తర్ఫీదు పొందే విద్యార్థులకు గుంటూరు జిల్లా పేరిచర్లలో నిర్వహించే జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ శిక్షణా శిబిరంలో జిల్లా ఎస్‌జీఎఫ్ మాజీ కార్యదర్శి పి సురేష్‌బాబు, తిరుపతి జిల్లా కార్యదర్శి కిషోర్, డివిజనల్ కోఆర్డినేటర్ లోకనాథం, కేవీకే కోచ్ బాబు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

మున్సిపల్ సమావేశం ఉత్కంఠ భరితం

- వైసిపి, టిడిపి కౌన్సిలర్ల వాగ్వివాదం
- బడ్జెట్ ఆమోదంతో ముగిసిన సమావేశం

ప్రజాశక్తి- పలమనేరు: చిత్తూరు జిల్లా పలమనేరు పురపాలక సంఘానికి సంబంధించి శనివారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్ పర్సన్ జి చాముండేశ్వరి అధ్యక్షతన ప్రారంభమైన బడ్జెట్ సమావేశం, సాధారణ సమావేశం టిడిపి, వైసిపి కౌన్సిలర్ల వాదోపవాదాలు, రసాభాసాల మధ్య ఉత్కంఠ భరితంగా సాగింది. అనంతరం కౌన్సిల్ ఆమోదంతో బడ్జెట్, సాధారణ సమావేశం ప్రశాంతంగా ముగిసింది. ఈ సమావేశంలో కమిషనర్ ఎన్‌వి రమణారెడ్డి మాట్లాడుతూ బడ్జెట్, కౌన్సిల్ అజెండాను చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యులు ఆమోదించారని ప్రకటించారు. ఈ సమా వేశంలో చైర్‌పర్సన్, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ , పురపాలక సంఘ సిబ్బంది, వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి -శాంతిపురం: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని డివైఈఓ రఘుపతి నాయుడు పేర్కొన్నారు. చిత్తూరు రాళ్ళబూదుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈగల్ క్లబ్ ద్వారా చేపట్టిన మత్తు పదార్థాలు, స్మోకింగ్, మద్యపానం వల్ల కలిగే నష్టాలను విద్యార్థిని విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వారి మంచి భవిష్యత్తుకు, కుటుంబానికి మంచి పేరు తేవాలని కోరారు. బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజేష్ కుమార్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

'రైతన్నా మీకోసం'..

ప్రజాశక్తి -వెదురుకుప్పం: వెదురుకుప్పం మండల అధ్యక్షులు పి మోహన్ మురళి ఆధ్వర్యంలో శనివారం మొండివెంగనపల్లి పంచాయతీలో ' రైతన్నా మీ కోసం' కరపత్రాలు పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి అధికారులతో కలిసి రైతుల ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి, క్లస్టర్ కన్వీనర్లు చంగల్రాయిరెడ్డి, వరప్రసాద్, మొండివెంగనపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, బూత్ కన్వీనర్ పోటుగారి శ్రీధర్, ఏఎంసీ డైరెక్టర్ లక్ష్మిరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు గుణశేఖర్ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

ఏఐసీసీ పరిశీలకుడు మహేంద్రన్

ప్రజాశక్తి -పుంగనూరు: కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తామని ఏఐసీసీ పరిశీలకుడు మహేంద్రన్ అన్నారు. నియోజకవర్గ ఇన్ ఛార్జి మురళి మోహన్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సంస్థ గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రతి స్థానం నుంచి పోటీ చేస్తుందన్నారు. కాంగ్రెస్ తరపున ఈ ప్రాంతం నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వ్యక్తుల ఇప్పటికీ ఎమ్మెల్యేలు, ఎంపీలుగా కొనసాగుతున్నారన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి స్థానం నుంచి కాంగ్రెస్ పోటీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల భాస్కర్, పట్టణ అధ్యక్షుడు అయూబ్ బాష, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శికి సన్మానం



ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలోని నూతన టిడిపి అధ్యక్షుడు స్వామి దాస్, ప్రధాన కార్యదర్శి కోదండ రెడ్డికి సర్పంచ్ రఘునాథ నాయుడు ఆధ్వర్యంలో టిడిపి నేతలతో కలిసి శనివారం ఘనంగా కేక్ కట్ చేసి వారిద్దరికీ శాలువా కప్పి బొకే అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమనాయుడు, జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, సింగల్ విండో చైర్మన్ మోహన్ నాయుడు, సింగల్ విండో డైరెక్టర్లు జ్యోతి యాదవ్, చిన్న, టిడిపి నాయకులు బాబు నాయుడు, వెంకటేష్ నాయుడు, యువరాజ్ రెడ్డి, సోమశేఖర్, జమీర్, కృష్ణారెడ్డి ,నరసింహులు, మునస్వామి, ఉలగనాదం, పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

దళితులంటే చిన్నచూపా?

- అధికార పార్టీ నేతల్లా అధికారుల వ్యవహారం
- కౌన్సిలర్‌కే ఇలా ఉంటే.. సాధారణ ప్రజల పరిస్థితి ఏంటి?
- మున్సిపల్ అధికారులపై కౌన్సిలర్ల ఆగ్రహం
- ఆదేశాల మేరకే వ్యవహరిస్తున్నాం..
- మున్సిపల్ కమిషనర్ సమాధానం

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : అధికార పార్టీ నేతలు ఫిర్యాదులు అందించడంపై ఒత్తిడి తెస్తే అధికారులు తోలు బొమ్మల్లా ఆడటం మంచి పద్ధతి కాదని మున్సిపల్ కౌన్సిలర్ హోదాలో ఉన్న దళిత మహిళను వేధింపులకు గురిచేయడం అధికారులు అధికార పార్టీ నేతల్లా వ్యవహరి స్తున్నార నేందుకు నిదర్శనమని మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం అధ్యక్షతన మున్సిపల్ సమావేశం నిర్వహించారు. అజెండాలోని అంశాల వివరణ అనంతరం కౌన్సిలర్లు మూకుమ్మడిగా అధికారులపై విరుచుకుపడ్డారు. 17వ వార్డు కరకంతాపురం వద్ద రోడ్డుకు ఆనుకొని ఆక్ర మించుకున్నారంటూ మున్సిపల్ అధికారులు వాటిని కూల్చేందుకు వెళ్లి కౌన్సిలర్ చినపాపను, ఆమె కుటుంబ సభ్యులను ఎందుకు వేధింపులకు గురిచేశారో సమాధానాలు చెప్పాలని నిలదీశారు. 'మున్సిపల్ సరిహద్దు సత్రవాడ నుంచి నగరి వరకు ఉన్న ఆక్రమణలను ఇలాగే తొలగించేందుకు అధికారులు సిద్ధమా?' అని ప్రశ్నించారు. దళిత మహిళకు చెందిన ఆస్తి అంటే ధైర్యంగా కూల్చేందుకు వెళ్లిపోతారా? కౌన్సిలర్‌కే ఈ పరిస్థితి అంటే సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటి?' అని ప్రశ్నించారు. వైసిపిలో ఉన్నందుకు అధికార పార్టీ చేపట్టే కక్షసాధింపు చర్యలకు 'మీరు వత్తాసు పలుకుతున్నారా?' అంటూ అధికారులను నిలదీశారు. దీనిపై కమిషనర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ తహశీల్దారు, సర్వేయర్ పరిశీలించి తేల్చిన మేరకే తాము వ్యవహరించామన్నారు. 'అయితే పసుపులేట్ నగర్‌లో వీధికి అడ్డంగా ఆక్రమణలు చోటుచేసుకుంటున్నాయని చేసిన ఫిర్యాదులపై ఎందుకు చర్యలు చేపట్టలేదని దళితులకు ఒక న్యాయం.. ఇతరులకు ఒక న్యాయం చేస్తున్నారా?' అంటూ కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి ప్రశ్నించారు. అధికారుల తీరు ఎంతో బాధించిందని అధికారులు ఎందుకు అలాచేశారో సమాధానం చెప్పాలని నిలదీశారు. సమావేశంలో నేలపై కూర్చుని కౌన్సిలర్ చినపాప నిరసన వ్యక్తం చేశారు. దీంతో చైర్మన్, కౌన్సిలర్లు ఆమెకు నచ్చజెప్పారు. అధికార పార్టీ నేతల ఆజ్ఞలకు ఆగమేఘాలపై వెళ్లే అధికారులు కలుషిత రంగునీటి సమస్యను పరిష్కరించాలని గొంతు చించు కుంటున్నా ఎందుకు స్పందించరు?' మున్సిపల్ కౌన్సిలర్లు బీడీ భాస్కర్, బిలాల్, ఇంద్రయ్య ప్రశ్నించారు. దీనిపై కమిషనర్ మాట్లాడుతూ డైయింగ్ యూనిట్ల విషయంలో తాము చేసేది ఏమీ లేదని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు అనుమతి ఇస్తే తాము ఏంచెయ్యాలన్నారు. అంటే మున్సిపల్ డ్రైనేజీ వ్యవస్థ కూడా పీసీబీ పరిధిలోనే ఉంటుందా? అందులో రసాయన నీరు వస్తే అడ్డుకునే హక్కు మున్సిపల్ అధికారులకు లేదా?' అంటూ కౌన్సిలర్లు ఎదురు ప్రశ్నలు వేయగా ఎక్కడ వస్తుందో సభ్యులు తెలిపితే అందరం కలిసి వెళ్లి పరిశీలిద్దాం' అని కమిషనర్ జవాబిచ్చారు. మున్సిపల్ కౌన్సిలర్లపైనే చర్యలు చేపట్టే విషయంలో చైర్మన్‌గా అధికారులకు విన్నవించుకున్నా ఏ మాత్రం లెక్కచేయలేదని మున్సిపల్ పాలక వర్గానికి ఏ విలువా లేదా?' అంటూ మున్సిపల్ చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు బాలన్, వెంకట రత్నం రెడ్డి, మున్సిపల్ డీఈ రవీంద్ర, హౌసింగ్ డీఈ భాస్కర్, డిప్యూటీ తహశీల్దార్ మేఘవర్ణం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శంకరమ్మ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కమిషనర్‌ను నిలదీస్తున్న వైసిపి కౌన్సిలర్లు

ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు

ప్రజాశక్తి- తవణంపల్లి: తవణంపల్లి మండల కేంద్రం తవణంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) అరగొండ ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు మండల స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి హేమలత, మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ పోటీలలో భాగంగా పురుషుల ఉపాధ్యాయులకు క్రికెట్, మహిళ ఉపాధ్యాయులకు త్రో బాల్స్ నిర్వహించారు. మండల స్థాయి లో గెలుపొందిన ఉపాధ్యాయులకు కాంసిడెన్స్ లెవెల్ 'క్రీడా పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశా ల ప్రధానోపాధ్యాయురాలు భువనేశ్వరి, క్లస్టర్ కో కన్వీనర్ శివ, పీడీలు డాక్టర్ లలిత, హంస, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలమనేరు రూరల్ (గంగవరం): గంగవరం మండలం క్యాటిల్ ఫామ్ హైస్కూలులో మండల స్థాయి ఉపాధ్యాయ క్రీడ పోటీలు శనివారం నిర్వహించినట్లు మండల విద్యాధికారి మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ క్రికెట్ పోటీలు పురుష ఉపాధ్యాయులకు, త్రో బాల్ మహిళా ఉపాధ్యాయినిలకు నిర్వహించి ఈ పోటీలలో నైపుణ్యం చూపిన ఉపాధ్యాయు లను నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఆయన వివరించారు.

వెదురుకుప్పం: మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ మండల విద్యాశాఖ కార్యాలయం ఆట స్థలంలో శనివారం నిర్వహించారు. ఎంఈవో దాము ప్రారంభించారు. ఉపాధ్యాయులు వివిధ జట్లుగా ఏర్పడి క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొన్నారు. గెలిసిన టీమ్ కి విజయశాఖ ఆధ్వర్యంలో బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రొంపిచర్ల: పులిచెర్ల మండలం కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల విద్యాశాఖ అధికారులు సి సిద్ధరామయ్య, పోకల తాతయ్య ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి శ్రీవాణి, వ్యాయామ దర్శకులు మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడలలో ఉపాధ్యాయులను క్రికెట్ టీంగా, ఉపాధ్యాయునులను త్రో బాల్ టీం గా ఎంపిక చేశారు. ఉపాధ్యాయుల క్రీడా విభాగంలో క్రికెట్ పోటీలలో నాలుగు జట్లు పాల్గొన్నారు. అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 16 మందిని తుది జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన జట్టు డివిజన్ స్థాయిలో పులిచెర్ల మండల జట్టుగా పాల్గొంటారని ఎంఈఓలు అన్నారు. మహిళల విభాగంలో త్రో బాల్ జట్టులో పాల్గొన్న ఉపాధ్యాయినులలో ప్రతిభ కనబరిచిన 12 మంది క్రీడాకారులను తుది జట్టుకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బస్సుల నిర్వహణపై ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి -విజయపురం (నగరి): నగరి, కళాశాల, పాఠశాల బస్సుల నిర్వహణపై మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరెడ్డి శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్, బీమా సర్టిఫికెట్లు ఉన్న పాఠశాల, కళాశాలలు విద్యార్థుల భద్రతకు చేపట్టాల్సిన చర్యలను యాజ మాన్యానికి సూచించారు. ప్రతిరోజూ విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని బస్సు డ్రైవర్లకు సూచించారు. బస్సు డ్రైవర్లు తప్పకుండా లైసెన్సులు కలిగి వుండాలన్నారు. రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ కార్యాలయ సిబ్బంది, పాఠశాల యాజమాన్యం, డ్రైవర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

పలమనేరు: ఉపాధ్యాయులకు క్రీడల పోటీలు పురస్కరించుకుని మండల స్థాయి ఎంపికలు పలమనేరు ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సి నరేందర్ పడల్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఎంఈవోలు పి లీలరాణి, బాలసుందరం, ప్రధానోపా ధ్యాయులు, పిఈటిలు, మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితం విలువైంది: ఎస్ఐ

ప్రజాశక్తి- పుంగనూరు: విద్యార్థుల జీవితం చాలా విలువైందని క్రమ శిక్షణతో మెలిగితే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని ఎస్ఐ రమణ అన్నారు. శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వెంకటేషులు ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ డే పురస్కరించుకుని శనివారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా వుండాలన్నారు. సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త వహించాలని చెప్పారు. విద్యార్థి జీవితం విలువైందని, అనవసర విషయాలలో జోక్యం చేసుకోకుండా క్రమశిక్షణతో మెలగాలని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ టి రాజశేఖర్ , ఎన్‌సిసి కో ఆర్డినేటర్ సోమరాజు వైస్ ప్రిన్సిపాల్ టి రాజశేఖర్, కె అనిల్ కుమార్, డాక్టరు టి శ్రీనివాస్ , అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ శిబిరం

ప్రజాశక్తి-సోమల: సోమల మండలం ఎస్ నడింపల్లి గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ క్యాంప్ నిర్వహించి ఏడు రోజులపాటు గ్రామంలో సేవా కార్యక్రమాలు పారిశుధ్యం పచ్చదనం పెంపొందించడం ఆరోగ్యం పై ప్రజలకు అవగాహన కల్పించడం చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అమరేంద్ర కుమార్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గౌతమ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు సేవా భావాన్ని పెంపొందించు కోవాలని కళాశాలలోని 30 మంది విద్యార్థులు ఎన్ఎస్ఎస్ క్యాంప్ ద్వారా ఎస్ నడింపల్లి గ్రామంలో వారం రోజులపాటు సేవా కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు తెలిపారు. మొదటి రోజు శనివారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

డివిజినల్ క్రికెట్ పోటీలకు కె గొల్లపల్లె ఉపాధ్యాయులు

డివిజనల్ స్థాయి పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయులు

ప్రజాశక్తి -యాదమరి: ఆటల పోటీలలోనూ తమకు సాటిలేరు ఎవ్వరూ అంటూ మండల స్థాయి క్రికెట్ పోటీలో పాల్గొన్న కె గొల్లపల్లె ఉపాధ్యాయులు రాణించి డివిజనల్ స్థాయి పోటీలకు ఎంపికై తమ సత్తా చాటుకున్నారు. మండల స్థాయి టీచర్స్ క్రికెట్ పోటీల్లో కెగొల్ల పల్లె ఉపాధ్యాయులు సి మహేష్, జి నాగభూషణం ఎంపికై డివిజినల్ స్థాయికి వెళ్లినందుకు హెచ్ఎం ఎపి లలిత అభినందించారు. మండలం నుంచి ప్రాథమిక, ఉన్నత పాఠశాల నుంచి పురుష ఉపాధ్యాయులను మజీద్ సాహెబ్ కెప్టెన్ గా క్రికెట్ టీంను, ప్రాథమిక, ఉన్నత పాఠశాల నుంచి ఉపాధ్యాయినులు త్రో బాల్ టీంను వసంత వాణి కెప్టెన్‌గా డివిజనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఎంఈవోలు టి రుక్మణమ్మ, హెచ్ఎల్ఎన్ ప్రసాద్ పేర్కొన్నారు. డిశంబర్ 12వ తేదీ నిర్వహించనున్న డివిజనల్ స్థాయి పోటీలలో వారు పాల్గొంటారని తెలిపారు. క్రికెట్ పోటీల్లో మంచి నైపుణ్యం చూపిన సి మహేష్, నాగభూషణం, మోహన్ కుమార్, విశ్వనాథ్, మూర్తి, అయాన్, సిరాజ్‌లు, సబీర్ త్రో బాల్‌లో ఉత్తమ ప్రతిభ చూపిన సబిత, సుభద్ర, రేవతి , మిగిలిన టీం సభ్యులకు పిఆర్‌టియు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కనకా చారి అభినందనలు తెలిపారు.

రొంపిచెర్లను మదనపల్లి జిల్లాలో కలపాలి

తహశీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - రొంపిచెర్ల: రొంపిచెర్ల మండలాన్ని మదనపల్లి జిల్లాలో కలపాలని మండల ప్రజలు తహశీల్దారు కిరణ్ కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. పుంగనూరు నియోజక వర్గంలోని రొంపిచెర్ల మండలాన్ని చిత్తూరు జిల్లాలో ఉంచి, చిత్తూరు రెవెన్యూ డివిజన్‌గా కేటాయించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మదనపల్లి జిల్లా, పీలేరు రెవెన్యూ డివిజన్‌కు 3 కిలోమీటర్ల దూరంలో రొంపిచెర్ల మండలం వుందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం రెవెన్యూ డివిజన్ చిత్తూరుకు కేటాయిస్తే మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రొంపి చెర్ల మండలాన్ని పీలేరు రెవెన్యూ డివిజన్‌లో కలప కుండా ఉంటే ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ వాటర్ షెడ్ చైర్మన్ కె హరికృష్ణా రెడ్డి, దూదేకుల నూర్భాష సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్మడూరు నూరేషా, మాజీ ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు ఓబులేషు, మైనార్టీ నాయకులు బావాజీ సాహెబ్, మండల దివ్యాంగుల సంఘం సభ్యులు ఆనందరాజు, ప్రజలు బాబు పాల్గొన్నారు.

గ్రామీణ మహిళల అభివృద్ధే డ్వాక్రా ఉద్దేశం: సిఆర్‌పి

ర్యాలీ నిర్వహిస్తున్న డ్వాక్రా మహిళలు

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: గ్రామీణ మహిళలు అభివృద్ధి చెందేందుకే డ్వాక్రా సంఘాన్ని ప్రారంభించామని జిల్లా సిఆర్‌పి విను అన్నారు . మండల డ్వాక్రా మహిళలకు సంఘం నడిపేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ ఏపీఎం రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని డ్వాక్రా మహిళ సంఘ గ్రూపులు ప్రతి ఒక్కరూ పొదుపు చేపట్టి బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు పొందాలని, వారి కుటుంబం ఆర్థికంగా ఎదిగేందుకు ఉపయోగపడుతుందని ఈ క్రమంలో మన సం ఘాలు మన లెక్క లు చూసుకునేందుకు ప్రతి ఒక్కరూ ఎండి ఎంయల్‌పై అవగాహన కలిగి ఉండా లన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సీసీలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి హక్కులపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో ఎస్‌సి, ఎస్‌టిలకు రాజ్యాంగ పరంగా కల్పించిన హక్కులు, చట్టపరమైన రక్షణలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని గడ్డూరులో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ దాము, ట్రైనింగ్ ఎస్ఐ జయశ్రీ, వీఆర్వో గోపాలకృష్ణ ఏపీవో హరినాథ్ మాట్లాడుతూ రాజ్యాంగంలో రిజర్వేషన్లపై వివరించారు. ట్రైనింగ్ ఎస్ఐ జయశ్రీ మాట్లాడుతూ గ్రామం లో ఎవరైనా సమస్యలు, వేధింపులు ఎదురైతే వెంటనే మొబైల్ ద్వారా 112కు కాల్ చేయడం, సమీప పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అధికారుల సూచనలు విన్న గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి సిసి రోడ్ నిర్మించాలని కోరారు. అధికారులు స్పందించి వెంటనే దీనిపై అధికారులకు నివేదిక పంపి త్వరలో సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపడతామని తెలిపారు.

సిబ్బందికి అండ

యూనియన్ నాయకుల భరోసా

ప్రజాశక్తి- ఐరాల: ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందిని వైద్యాధికారి వేధింపులకు గురి చేస్తున్నారన్న ఫిర్యాదు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారికి శుక్రవారం అందింది. ఈ విషయమై స్పందించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, అసోసియేషన్, ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం నాయకులు శనివారం ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిని కలిశారు. ఈ సందర్భంగా సిబ్బంది బాధలు చూసి యూనియన్ నాయకులు అవాక్కయ్యారు. ఆశా కార్యకర్తలను రాత్రి వేళల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డ్యూటీ చేయాలని ఒకరు, తమకు సెలవు కావాలంటే సంబంధం లేని వ్యక్తికి డబ్బులిచ్చి లీవు మంజూరు చేసుకోవాల్సి వస్తోందని మరొకరు ఆవేదన వ్యక్తం చేశారు. వారి గోడు విన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వి శివయ్య, ఏపీ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఏపీ ఎన్జీవోస్ జిల్లా సంయుక్త కార్యదర్శి మహేష్ కుమార్, చిత్తూరు తాలూకా అధ్యక్షులు భాను ప్రకాష్, ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి దేవకుమార్, బంగారుపాలెం, చిత్తూరు తాలూకా అధ్యక్షులు సురేంద్ర నాథరెడ్డి, తదితరులు 'మీ వెనుక మేమున్నాం..' అంటూ యూనియన్ నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య వృత్తితో పేదలకు సేవ

ప్రజాశక్తి -సోమల: కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఎంపిహెచ్ డబ్ల్యు ద్వారా వైద్య కోర్సు ఎంచుకొని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శిక్షణ పొందితే పేదలకు సేవ చేసే అవకాశం లభించడం ఎంతో హర్షించదగ్గ విషయమని విజయవాడ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి ఎన్ మోహన్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్య శిక్షణ పొందడాన్ని తనిఖీ చేసి విద్యా ర్థులకు పలు సలహాలు, సూచ నలు అందిం చారు. అధ్యా పకులు గీతాంజలి నాగ రత్నమ్మను అభినందించారు.



క్రైం న్యూస్

మద్యం మత్తుకు రూ.60 వేల జరిమానా

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: చిత్తూరు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ శనివారం నిర్వహించిన వాహన తనిఖీల సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఆరుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. వీరిని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి కుమారి ఉమా దేవి ఒక్కొక్కరికి రూ. పదివేలు చొప్పున, మొత్తం రూ.60 వేలు జరిమానా విధించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించకుంటే చర్యలు తప్పవని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు.

పాత నేరస్థుడు అరెస్ట్

ప్రజాశక్తి -బంగారుపాలెం: పాత నేరస్థుడిని అరెస్ట్ చేసినట్టు సీఐ శ్రీనివాసులు తెలిపారు. శనివారం మండలంలోని తుంబకుప్పం క్రాస్ వద్ద ముందస్తు సమాచారం మేరకు గత మాసంలో జరిగిన గంజాయి అక్రమ రవాణాలో పరారీలో ఉన్న ఇరువారం చెందిన అజీబుల కుమారుడు అల్లా బాష గత మాసంలో అక్రమ గంజాయి సరఫరా చేస్తూ పట్టుబడిన వారిలో పరారీలో ఉన్నాడు. ముందస్తు సమాచార రావడంతో అతడిని శనివారం అదుపులో తీసుకొని కోర్టుకు తరలించినట్ల పోలీసులు పేర్కొన్నారు.

హత్యాయత్నం కేసులో నిందితులకు రిమాండ్

ప్రజాశక్తి -పలమనేరు: పలమనేరు మండలం కోతిగుట్ట గ్రామానికి చెందిన సి వెంకటేశులు, ఆర్మీలో పనిచేస్తూ ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇంటికి వస్తూ, పోతూ ఉండేవాడు. ఈ క్రమంలో తన భార్య శిల్పా, పలమనేరు మండలం, నూనె వారిపల్లి గ్రామానికి చెందిన కనకరాజు కుమారుడు ఎం వెంకటేశ్‌తో వివాహేతర సంబంధం ఉండేది. ఇది తెలుసుకున్న భర్త భార్యతో గొడవపడేవాడు. ఈ విషయం శిల్పా తన ప్రియుడు అయిన వెంకటేశ్‌కు తెలిపింది. ఈ క్రమంలో భర్త తమకు అడ్డు వస్తున్నారని భావించి అతడి హత్యకు వ్యూహ రచన చేశారు. ఇందులో భాగంగా ఈ ఏడాది మే నెల 16వ రాత్రి సుమారు 10 గంటల సమయంలో, శిల్పా నూనె బాగా కాంచి తన భర్త ముఖం, తలపై, ముందు భాగం పై పోసి అక్కడి నుండి తన ప్రియుడితో కలసి పారిపోయింది. దీనిపై కేసు నమోదు అయ్యింది. ఐదు నెలలుగా తప్పించుకు తిరుగుతున్న నిందితులను ఈ నెల 28వ తేదీ పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

నిషేధిత పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై కఠిన చర్యలు: ఎస్ఐ

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : నిషేధిత పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై కఠిన చర్యలు తప్పవని చిత్తూరు 2 టౌన్ ఎస్ఐ నెట్టికంటయ్య హెచ్చరించారు. చిత్తూరు సబ్ డివిజన్ డిఎస్‌పి సాయినాథ్ పర్యవేక్షణలో భద్రతా బృందాలు, రక్షక్ 2 సిబ్బంది, ఎమ్మెస్‌కేలతో కలిసి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంతపేట హై స్కూల్, తోటపాళ్యం హైస్కూల్, వరదప్పనాయుడు హైస్కూల్ పాఠశాలల సమీప ప్రాంతాల్లో అంగళ్లపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. కొన్ని చిన్న దుకాణాల్లో హాన్స్, సిగరెట్లు వంటి నిషేధిత పొగాకు ఉత్పత్తులు ఉన్నట్లు గుర్తించి, అందుకు సంబంధించి దుకాణ యజమానులపై బైండ్ ఓవర్ చర్యలు చేపడుతున్నట్లు చిత్తూరు 2 టౌన్ సీఐ తెలిపారు. ఆదేశాలు పాటించకుంటే తగిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కమిషనర్

ప్రజాశక్తి -పలమనేరు: ఈ నెల 29వ తేదీ నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు పలమనేరు దిత్వా తుపాను ప్రభావంతో భారీ వర్షాలు పడే అవకాశం వుందని, ప్రజలు అప్రమత్తంగా వుండాలని కమిషనర్ ఎన్‌వి రమణా రెడ్డి హెచ్చరించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో వున్నవారు, లోతట్టు ప్రాంతాల వారు ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలను వెంటనే వెళ్లాలని సూచించారు. ఎలాంటి వరదలు, ప్రమాదాలు వచ్చినా పలమనేరు పురపాలక సంఘ టోల్ ఫ్రీ నెం.7337388215 కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. అధికారులు ప్రజలకు అందుబాటులో వుండాలని ఆదేశించారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి -పుంగనూరు: పుంగనూరు పట్టణంలోని 9వ వార్డులో 10 లక్షలతో సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ అలీం బాషా చెప్పారు. పట్టణంలోని గోకుల్ కళ్యాణమండపం వెనుక పనులను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్య తను ఇస్తామన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారాలతో ఈ పనులను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో వార్డు కౌన్సిలర్ ఎండి రహమతుల్లా, కాంట్రాక్టర్ కొండవీటి నరేష్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సర్పంచ్‌కే తెలియకుండా చెరువు వేలం పాటా?

- సర్పంచ్ విజయరాఘవులు

ప్రజాశక్తి -విజయపురం : సర్పంచ్‌కు తెలియకుండా ఇల్లత్తూరు చెరువు వేలం పాటను ఎవరు నిర్వహిం చారో అతనిపై చర్యలు తీసు కోవాలని కోరుతూ ఇల్లత్తూరు సర్పంచ్ విజయరాఘవులు సీనియర్ అసిస్టెంట్ కు శనివారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దండోరా వేసి గ్రామస్థులను పిలిపించి అందరూ పంచాయతీ కార్యదర్శి సమక్షంలో హాజరై వేలం నిర్వహించాలని ఇదివరలో కార్యదర్శిని కోరితే డివిజనల్ అధికారి నుంచి అనుమతి రాలేదని వస్తే అందరి సమక్షంలోనే వేలంపాట నిర్వహిస్తానని నమ్మబలికారన్నారు. అయితే ప్రస్తుతం సర్పంచ్‌కు తెలియకుండా, గ్రామసభ నిర్వహించకుండా, పంచాయతీ తీర్మానం లేకుండా గుట్టుచప్పుడు కాకుండా వేలంపాట నిర్వహించేశారన్నారు. ఇది ఎంతవరకు సమంజసం అన్నారు. కనీసం నోటీసు కూడా అంటించకుండా, హెచ్చు పాట ఎవరు పాడారు, ఎంతకు పాడారు అని కూడా తెలపకుండా వేలం పాట అయిపోయిందనడం రాచరిక పాలనను తలపిస్తోందన్నారు. ప్రజాస్వామ్య పాలన అంటే ఇలా జరుగుతుందా అంటూ ప్రశ్నించారు. తనకు డివిజనల్ అధికారి ఇచ్చిన అనుమతి పత్రం, ఫిషర్ విభాగం అధికారి ఇచ్చిన అనుమతి పత్రం, ఎవరి సమక్షంలో గ్రామ సభ జరిగింది, నోటీసు ఎక్కడ అంటించారు అనే వివరాలు తప్పక అందించాలని సీనియర్ అసిస్టెంట్ ను కోరారు.

పంచాయతీ కార్యదర్శి వివరణ

చెరువు వేలం పాడాలనీ గ్రామస్తులు నిర్ణయించు కున్నామని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. అయినప్పటికీ ఇంకా ప్రభుత్వం నుంచి రావలసిన ప్రతిపాదన రాలేదని చెప్పారు. అయినప్పటికీ ప్రతిపాదన లేకుండానే గ్రామస్తులే చెరువులో నీరు ఉన్నప్పుడే వేలం పాడుకుంటామని ఎప్పుడు ప్రభుత్వం నుంచి, మత్స్య శాఖ నుంచి ప్రతిపాదన వస్తుందో అప్పుడు ప్రభుత్వానికి చెల్లించాల్సిన నగదును బ్యాంకు ద్వారా చెల్లిస్తామని గ్రామస్తులు చెప్పారు.

IN THE COURT OF THE CIVIL JUDGE (Jr.Div.,):: PALAMANER
O.S.No. 15 of 2023

Between:
Canara Bank (Syndicate Bank) Rep., by its Branch Manager, V.Kota ...PLAINTIFF
And:
1. M/s Sairam Watches & Mobiles Rep., by its Prop: K.Kumar Naidu & Others ...DEFENDANTS

NOTICE TO THE DEFENDANTS 1 & 2

1. M/s Sairam Watches & Mobiles Rep., by its Prop: K.Kumar Naidu having its business at D.No.3-648, Long Bazaar, V.Kota Town & Mandal, Chittoor Dt.,
2. K.Kumar Naidu, aged 35 y., S/o K.Chenganna, Hindu, business, R/at S.Bandapalli Village & (P), V.Kota Mandal, Chittoor Dt.,

Please take notice the Plaintiff has filed the above case against you, for realization of the suit amount. The above said matter stands posted to 19-12-2025 for your appearance. Please be present before the said court at 10.30 A.M. either in person or through an advocate and file your objections if any, failing compliance the said matter will be decided as set-exparte in your absence.

Place: Palamaner
Date: 30/11/2025

B.KUPPA RAJU, B.Sc.B.L.,
B.GIRISH, B.Com. B.L.,
Advocates, Palamaner-517408

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (SENIOR DIVISION), CHITTOOR,A.P
O.S.No. 63 of 2024

Between:
Smt P. Hemalatha ....Plaintiff
And:
B. Kalpalatha & others ...Defendants

SUMMONS TO D2 AND D4

1.Rithvi Charan,
S/o Late D.Dayananda Reddy, Hindu, aged about 30 years,private employee, **(D2)**
2. Nitheesha
D/o Late D.Vijayananda Reddy, Hindu, aged about 30 years, House-wife, **(D4)**
No.2 & 4 are permanent resident of A.Reddipalli Village, Irala post and Mandal, Chittoor District A.P.

Sir,
Please take notice that the Plaintiff filed the above Suit against you and others. The said case is stands posted to **23-12-2025** for service of notice on you and you may appear at **10-30 A.M.** before theabove said court either in person or through an Advocate, otherwise thematter will be decided exparte.

Sd/-**D. RAJENDRA**
Cousel for Plaintiff
Place:Chittoor, Date:27.11.2025

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (SENIOR DIVISION), CHITTOOR,A.P
I.A.No. 231 of 2024
O.S.No. 63 of 2024

Between:
Smt P. Hemalatha ....Petitioner/Plaintiff
And:
B. Kalpalatha & others ... Respondents/ Defendants

NOTICE TO R2 AND R4

1.Rithvi Charan,
S/o Late D.Dayananda Reddy, Hindu, aged about 30 years, private employee, **(R2)**
2. Nitheesha
D/o Late D.Vijayananda Reddy, Hindu, aged about 30 years, House-wife, **(R4)**
No.2 & 4 are permanent resident of A.Reddipalli Village, Irala post and Mandal, Chittoor District A.P.

Sir,
Please take notice that the Petitioner filed the above petition against you and others. The said case is stands posted to **23-12-2025** for service of notice on you and you may appear at **10-30 A.M.** before theabove said court either in person or through an Advocate, otherwise thematter will be decided exparte.

Sd/-**D. RAJENDRA**
Cousel for Petitioner/Plaintiff
Place:Chittoor, Date:27.11.2025